www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 25, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# విద్యార్థినీ, విద్యార్థులూ.. మీ అక్కగా నేనున్నా.. సమస్యలుంటే చెప్పండి..

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి లేని యెడల కఠిన చర్యలు ఉంటాయి
- ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడండి, ఏదైనా సమస్య ఉంటే నాకు డైరెక్ట్‌గా ఫోన్ చేయండి!
- అనునిత్యం అందుబాటులో ఉంటా..: యశస్విని రెడ్డి (పాలకుర్తి ఎమ్మెల్యే)

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు–సెప్టెంబర్ 24:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సౌకర్యం విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని, రశాలలోని, సదుపాయాల, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం,కొన్ని నిత్యవసర వస్తువులు, కావాలని తెలియపరచగా అందుకు సానుకూలంగా స్పందించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మిగతా 2లో..

## ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

- పిల్లల విద్యాభ్యాసం, ఇందిరమ్మ ఇల్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తా
- నాగరాల బాధితులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి హామీ..

2లో..



# అన్నధాతల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా



- కబ్జాకు గురైన పెబ్బేరు సంతకు కాపలాదారుగా నిలిచి చుట్టూ ప్రహరీ నిర్మిస్తా..
- రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు..
- పెబ్బేరు మార్కెట్ యార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం..
- పెబ్బేరు మార్కెట్‌యార్డ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

రైతుల సంక్షేమమే ప్రభుత్వ అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ స్వరణ్ సింగ్ మార్కెట్ చైర్మన్‌గా ఎంపికైన గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డితో పాటు మిగతా కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఆసియాలోని ప్రసిద్ధిగాంచిన పెబ్బే రు సంత కబ్జాకు గురైందని దానికి కాపలాదారుడిగా ఉంటూ చుట్టూ ప్రహరీ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పెబ్బేరు మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. రైతు రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని లక్ష రుణమాఫీ చేస్తామని విడతల వారీగా అన్నదాతలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని మిగతా 2లో..





# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా..





(మొదటిపేజీ తరువాయి..)

విమర్శించారు. రైతు భీమా రైతు భరోసా పథకాలను పక్కాగా అమలు చేసి రైతు శ్రేయస్సు ప్రభుత్వ శ్రేయస్సుగా నిలిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 69 వేల కోట్లు అప్పు చూయిస్తే తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఆరు లక్షల 80 వేల కోట్ల రూపాయలను అప్పుగా చూపించి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపడ్డారు. ప్రజల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని గాంధీ జయంతి నుంచి రాష్ట్రంలో డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు పని లేక పాత పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని 2009లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతలకు అక్కడక్కడ బొక్కలు పెట్టి ఆమె సాగు నీరు అందించామని ప్రగల్బాలు పలికే వీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని విమర్శించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు పింఛన్లు త్వరలోనే అందిస్తామని తెలిపారు. పెబ్బేరు పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు నడుం బిగిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రామచంద్రారెడ్డి, రామన్ గౌడ్, అక్కి శ్రీనివాస్ గౌడ్, భరత్, యాపర్ల రామ్ రెడ్డి, వనపర్తి కౌన్సిలర్ బ్రహ్మం చారి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ కొండచిలువ పట్టివేత

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి పట్టణం నాగవరం సమీపంలో గల బలభద్ర కళ్యాణ మండపం ఆవరణలో భారీ కొండ చిలువను పట్టుకున్నట్లు సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ తెలిపారు. విధులు ముగించుకొని వస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ ముషారఫ్‌కు కొండచిలువ కనబడడంతో తీవ్ర భయాందోళనకు గురై నాగవరంకు చెందిన ఆనంద్ ద్వారా కృష్ణ సాగర్‌కు సమాచారం అందించారు. ఆయన వెంటనే అక్కడికి వెళ్లి అతి కష్టం మీద కొండచిలువను బంధించి ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. అనంతరం ఫారెస్ట్ అధికారుల అనుమతితో ఫారెస్ట్‌లో వదిలిపెట్టినట్లు కృష్ణ సాగర్ తెలిపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వరదలు రావడంతో ముసల్లు, భారీ కొండచిలువలు దిగువన ఉన్న గ్రామాలు, పంట పొలాలకు వస్తున్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ముసల్లు, కొండచిలువలు కనబడితే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఫారెస్ట్ సూపరిండెంట్ ప్రభాకర్‌రావు సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణమ్మ, రాణి రామచందర్ శ్రీను చందు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులారా.. మీ అక్కగా నేనున్నా..

# సమస్యలు ఉంటే చెప్పండి





(మొదటిపేజీ తరువాయి..)

శ్రీమతి హనుమాండ్ల యశస్విని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అ ది, క ప్రాధాన్యిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,ప్రిన్సిపాల్ కవిత,ముఖ్య నాయకులు,పాఠశాల యాజమాన్యం, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## దళిత జర్నలిస్టు ఫోరం చైతన్య సదస్సు జయప్రదం చేయండి..

- దళిత జర్నలిస్టు ఫోరం పోస్టర్‌ను ఆవిష్కరించిన కేపీ వివేకానంద, ఇందిరా శోభన్..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 24:

దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు తెలిపారు. దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరుకావాలని, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేకానంద, కాంగ్రెస్ నేత ఇందిరా శోభన్ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించిన అనంతరం, ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, గౌరవ అధ్యక్షులు బాబురావు, కార్యవర్గ సభ్యులు రాయుడు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



- పిల్లల విద్యాభ్యాసం, ఇందిరమ్మ ఇల్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తా..
- నాగరాల బాధితులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి హామీ

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్: శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన పులేందర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం పరామర్శించారు. పులేందర్ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు చిన్నారులకు ఉచిత విద్యాభ్యాసం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సాయం కింద 20,000 అందజేసి సానుభూతి వ్యక్తం చేశారు.



## అమిత్ గార్గ్ ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన అమిత్ గార్గ్ ఐపీఎస్ అధికారిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో పాటు దిల్ సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయం చైర్మన్ మల్లయ్య పాల్గొన్నారు.



## నిండు వర్షంలో.. ట్రాఫిక్ తీరును పర్యవేక్షించిన.. కమిషనర్ సుధీర్ బాబు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఉప్పల్ పరిధిలోని రోడ్లను స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది, మరియు అధికారులతో కలిసి ట్రాఫిక్ తీరును పర్యవేక్షించారు. ఉప్పల్ నుంచి బోడుప్పల్ వరకు వెళ్లే రోడ్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించి రోడ్ల పరిస్థితిని సమీక్షించారు. రోడ్లమీద నీరు అధికంగా చేరిన చోట వాహనదారులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ జామ్ వంటి వాటిని మెరుగుపరచడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిండు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా. రోడ్డు మీద ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పద్మ అవార్డు గ్రహీత కిన్నెర మెట్ల మొగులయ్యకు ఇంటి స్థలం ఇచ్చిన ఇచ్చిన సర్కార్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్- సెప్టెంబర్ 24 :**

పద్మశ్రీ అవార్డుగ్రహీత, ప్రముఖ కిన్నెర మెట్ల వాయిద్య కారుడు దర్శనం మొగిలయ్యకు తెలంగాణ సర్కార్ ఇంటి స్థలాన్ని అందించింది. హయత్ నగర్లో 600చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయించింది. ఈ మేరకు మంగళవారం స్థల ధృవీకరణ పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మొగిలయ్యకు అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కళాకారులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కాగా తనకు ఇంటి స్థలం కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకి మొగిలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ... భావోద్వేగానికి గురయ్యారు. కాగా దర్శనం మొగిలయ్య 2022లో కళారంగంలో చేసిన సేవలకు గాను భారతదేశ విశిష్ట పురస్కారం 'పద్మశ్రీ' అందుకున్నారు. గత ప్రభుత్వం అప్పట్లో నగదు బహుమతిని ప్రకటించగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో ఇంటి స్థలాన్ని కేటాయించింది.





## అధికారులారా ఇప్పటికైనా పట్టించుకోండి

# మా కాలనీ బాధలు..

**ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్:24**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరారం కైసర్ నాగర్ కాలనీ లో ఉన్న పరిస్థితి ఈ కాలనీలో అన్ని రాజకీయ పార్టీ నాయకలు ఉన్నారు కానీ బస్తీ సమస్యలు పై పట్టించుకునే నాధుడు ఎవరూ లేరు కబ్జాలు జరుగుతూన్నాయి అంటే మాత్రం అక్కడ అందరూ వాలిపోతారు మాకు ఇద్దరు వార్డ్ మెంబెర్ లు ఉన్నారు పెద్ద పెద్ద రాజకీయ నాయకులు ఉన్నారు కానీ ఏ ఒక్కనాయకూడా పట్టించుకోవట్లేలేదు పిల్లలు స్కూల్ కి వెళ్ళాలి అన్న కూడా ఇబ్బంది పడుతున్నారు దయచేసి బిఆర్ఎస్ నాయకుల్లారా మీ కళ్ళు ఇపటికైనా తెరవండి బస్తి డెవలప్మెంట్ గురించి ఆలోచించండి ఎమ్మెల్యే దగ్గరికి ఇపాడికి వందలసార్లు వెళ్లినం ఇ%శీ%తవరకు ఆయన కైసర్ నగర్ కి రుపాయిపని కూడా చేయలేదు అని పబ్లిక్ డిమాండ్ చేశారు.

## ఈనెల 27 నుండి రెండో విడత మాదిగల మేలుకొలుపు యాత్ర ప్రారంభం..

◆ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 24:**

జిల్లాల వారీగా ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రెండవ విడత మాదిగల మేలు కొలుపు యాత్ర ఈనెల 27న ప్రారంభమవుతుందని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం నాడు పిడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ జనాభా నిష్పత్తి ప్రకారం జిల్లాల వారీగా రిజర్వేషన్ కల్పించాలని, మాదిగలను చైతన్యం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి జనాభాలో ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నేతలు జేరిపోతుల సాయన్న, మీసాల మహేష్, యూనివర్సిటీ నేతలు నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.







# భగత్ యుత్ అద్వర్యంలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 24:
తొర్రూర్ పట్టణ కేంద్రం లోని భగత్ యుత్ అద్వర్యంలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల్లో భాగమైన బొడ్డెమ్మ వేడుకలు వాడ వాడలా ఘనంగా ప్రారంభమైయ్యాయి. అడబిడ్డలు బొడ్డెమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించారు.బొడ్డెమ్మ పండుగ అనగానే గుర్తుకొచ్చేది, యువతుల పండుగ. వివాహం కాని యువతులు, చిన్నారులు ఆడే పండుగే బొడ్డెమ్మ. ఈ పండుగ బతుకమ్మకు ముందు వేడుక..ఎంగిలిపూల బతుకమ్మకు ముందుగా నిర్వహించే పండుగే బొడ్డెమ్మ. చతురస్రాకారంలో ఉన్న చెక్కపై పుట్టమన్నుతో గోపురం ఆకారం వచ్చే వరకు నిర్మించి, వీటిలో పూలు పెడుతారు. బొడ్డెమ్మ పండుగ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం ఆడే ప్రాంతంలో శుభ్రం చేసి ఎర్రమట్టితో అలికి, ముగ్గులు వేస్తారు. ఈ ముగ్గులలో బొడ్డెమ్మలను తీసుకువచ్చి యువతులు చుట్టు తిరుగుతూ పాటలు, పాడుతు ఆడుతారు. చివరి రోజు బొడ్డెమ్మలను చేరువుల వద్ద నిమజ్జనం చేస్తారు.ఈ కార్యక్రమం లో మహిళలు కొత్తూరు పిచ్చమ్మ. చంద్రకళ. సావిత్ర. శిరీష. సుప్రియ.శోభ.శైలజ. లావణ్య. శ్రీకళ. దానమ్మ. యాకమ్మ. కళమ్మ, కమిటి సభ్యులు పుప్పాల సంపత్. గొల్లపెల్లి అశోక్ .కొత్తూరు వినోద్. చింతల సందీప్. అనిల్. రాజు. వెంకటేష్. తధితరులు పాల్గొనడం జరిగింది.



# దళిత జర్నలిస్టుల చైతన్య సభను జయప్రదం చేద్దాం..

- దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరుకావాలని జూపల్లికి ఆహ్వానం..
- దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మీసాల ఎల్లేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 24:
దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మీసాల ఎల్లేష్ అన్నారు. మంగళవారం నాడు సంస్కృతిక శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ గౌరవ అధ్యక్షులు బాబురావు, కార్యవర్గ సభ్యులు రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాఠశాల భవనం కోసం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి విజ్ఞప్తి

ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్:24
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 127 డివిజన్ లోని గిరినగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యయుల బృందం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి మొరపెట్టుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిందని. పాఠశాల గదులు శిథీలావస్థకు చేరాయని. ఏ క్షణంలో అయిన కూలిపోయే ప్రమాదం ఉందని పాఠశాల ఉపాధ్యయులు కూన శ్రీశైలం గౌడ్ కి వివారించారు. గత పదేళ్ల నుండి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించికోలేదన్నారు. పాఠశాల పై కప్పు నుండి నీరు కారుతుందని. చిన్నపాటి వర్షాలకు కూడా వర్షం నీరు తరగతి గదుల్లోకి వచ్చి చేరుతున్నాయిని తెలిపారు పాఠశాల ప్రా%శీ%గణమంత నీటితో గదులుంతా బుర్దతో నిండిపోతుందని అన్నారు. దాంతో పిల్లలు కింద పాడి గాయాలు పాలవుతున్నారని వర్షపు నీటిలో ఎక్కవసేపు ఉండటంవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని కూనా శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. భవనం ఎపుడు కూలుతుందో తెలియక ప్రాణాలు అరి చేతుల్లో పెట్టుకొని విద్య భోధన సేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన శ్రీశీలం గౌడ్ ఈ సమస్య పై ఎంఈఓ తో మాట్లాడి నూతన భవనం నిర్మాణం అయ్యేలా చర్యలు చేపటలని సూచించారు.





# పలు అభివృద్ధి పనులపై చర్చించిన జనగామ కలెక్టర్‌తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ..

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు-సెప్టెంబర్ 24:
జనగామ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్ని ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలు తీసుకోవాల్సిన చర్య లు, పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర, దేవురుప్పల, పాలకుర్తి మండలలోని అసంపూర్తిగా ఉన్న, డబల్ బెడురూం ఇండ్ల పనులు, మండలాలలోని ప్రధాన సమస్యలు, పరిష్కరించి మండలాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



# హారిక నాయుడుకి మంత్రి పొంగులేటి అభినందనలు

ఖమ్మం, సెప్టెంబర్ 24-నేటి ఫోకస్ న్యూస్:
జిల్లాకు చెందిన అడపా హారిక నాయుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని హారిక అందుకున్నారు. హారికను మంత్రి పొంగులేటి అభినందించి తన ఆశీస్సులను అందజేశారు. పదవికి న్యాయం చేయాలని సూచించారు.

# భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వాల నమోదు కార్యక్రమం

ములకలపల్లి, నేటి ఫోకస్ న్యూస్:
ములకలపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వాల దృష్ట్యా పర్యటనలో ములకలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ , ప్రధాన కార్యదర్శి పూనెం నవీన్ , పాయం నరసింహారావు , పాలకుర్తి ప్రసాద్ , రాంబాబు , మల్లేష్ ఖమ్మం పార్లమెంట్ బీజేపీ కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని వారి గృహములో కలిసిన సందర్భంగా శాలువాతో సత్కరించినారు. అలాగే తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ సభ్యత్వాలు ఎక్కువ జరగాలని నేను పార్టీనీ బలోపేతం చేయడానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.